క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొనకనమిట్ల: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని సిద్ధవరం సచివాలయ పరిధిలో నేడు ఆదివారం ఉదయం 7 గంటలకు మళ్లీ సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తారని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీ కృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, అధికారులు పాల్గొంటారన్నారు.

పెద్దారవీడు: మండలంలో తోకపల్లె సచివాలయం పరిధిలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ నాసర్‌రెడ్డి శనివారం తెలిపారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారన్నారు.

రెండో దశ ఉచిత సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి

బేస్తవారిపేట: ప్రైవేట్ పాఠశాలల్లో 2023–24 విద్యా సంవత్సరానికి పేద పిల్లలకు ఒకటో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 15వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థుల జాబితా ఈనెల 25న ప్రకటిస్తారన్నారు. మొదటి దశలో ఏడు మంది విద్యార్థులు చేరారని, ఐదేళ్లు నిండి, సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని తెలిపారు.

క్రీడాకారిణికి వెన్నా ఆర్థిక సాయం


ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న వెన్నా హనుమారెడ్డి

మార్కాపురం: ఈ నెల 12 నుంచి 22 వరకు దక్షిణ కొరియాలోని మాస్టర్ గేమ్స్ పోటీలో పాల్గొంటున్న మార్కాపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డోలా శ్యామలాదేవికి శనివారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్నా హనుమారెడ్డి 10 వేల రూపాయలను అందించారు. ఈ పోటీల్లో గెలుపొంది దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషాఈశ్వరన్, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతిలో విద్యార్థుల ప్రతిభ

గిద్దలూరు రూరల్: పదో తరగతి పరీక్షల్లో పట్టణంలోని పలు విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభకనబరిచారు.

కంభం: మండలంలో 67 శాతం ఉత్తీర్ణత సాధించారు.

బేస్తవారిపేట: మండలంలోని జెడ్పీ బాలుర, బాలికల హైస్కూల్స్, కేజీబీవీ, ప్రైవేట్ పాఠశాలల్లోని పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 355 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు తెలిపారు.

రాచర్ల: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివి విద్యార్థులు 479 మంది కాగా వాటిల్లో 281 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కోటేశ్వరరావు తెలిపారు.

మార్కాపురం టౌన్: మండలంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు యంఈఓ రాందాస్‌నాయక్, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌యం యం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 1343 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్ష రాయగా 840 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు.

కొనకనమిట్ల: మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 66.5 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఎస్‌కె.డాంగే షరీఫ్ అన్నారు.

ముండ్లమూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచి విజయదుంధిభి మోగించారు. మండల పరిధిలో వివిధ పాఠశాలలకు చెందిన 457 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 314 మంది ఉత్తీర్ణత సాధించారు.

తాళ్లూరు: మండలంలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు 69.55 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ జి. సుబ్బయ్య తెలిపారు.

శాస్త్రీయ దృక్పథం ఉండాలి


మాట్లాడుతున్న శరత్

మార్కాపురం: ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక సభ్యులు కృషి చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. శరత్ అన్నారు. శనివారం పట్టణంలోని రెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక డివిజన్ సమావేశం జరిగింది. నూతన పాఠ్య పుస్తకాల్లో డార్విన్ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలన్నారు. మూఢ నమ్మకాలను ప్రజలు నమ్మవద్దని సమాజం నుంచి వాటిని పారదోలాలని డివిజన్ కార్యదర్శి ఏనుగుల రవి కుమార్ అన్నారు. రఫీ, వెంకట్రావు, విప్లవ్ కుమార్, రవిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీల అమలు జగన్‌కే సాధ్యం

● జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ


వెంకాయమ్మను సత్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు


మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: దేశంలోనే వంద శాతం హామీలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ గోళ్లపాటి సుధారాణి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మరో నలభై ఏళ్లు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే పాలన కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు దర్శి మండల అభివృద్ధికి రూ.1.50 కోట్లు ఇచ్చామని చెప్పారు. లక్ష్మీ పురంలో ఈపాటికే వాటర్ ప్లాంట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. వేసవి దృష్టిలో పెట్టుకుని కరెంట్ కోతలు లేకుండా చూడాలని ఆదేశించారు. తూర్పు చౌటపాలెం జిల్లా పరిషత్ స్కూల్‌ను త్వరలో పరిశీలించి లెవలింగ్‌కు నిధులు మంజూరు చేస్తానని చెప్పారు.

ప్రోటోకాల్ పాటించండి

ప్రతి అధికారి ప్రోటోకాల్ తప్పని సరిగా పాటించాలని సూచించారు. ప్రోటోకాల్ లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ఓపెనింగ్‌లను ఇష్టారాజ్యంగా చేస్తే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో దర్శి సీడీపీఓ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు విషయంలో ప్రోటోకాల్ ఎందుకు పాటించలేదని సీడీపీఓ భారతిని సమావేశంలో ప్రశ్నించారు. హాజరు కాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఎంపీటీసీలకు జిల్లాలో విశ్రాంతి భవన కార్యాలయాలు మంజూరు చేయాలని జిల్లా ఎంపీటీసీల సంఘ అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి కోరారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ఎం భాషా, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, ఎంపీడీఓ కుసుమకుమారి, ఎంఈఓ కాకర్ల రఘురామయ్య, చందలూరు మెడికల్ అధికారి స్పందన, సర్పంచ్‌లు రాము, సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ఓటు వేయండి

దొనకొండ: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీ పార్టీకి ఓటు వేసి మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసేందుకు ప్రతి ఒక్కరూ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. చందవరంలో శుక్రవారం అంకాలమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి విచ్చేసి అంకాలమ్మ తల్లికి పూజలు చేశారు. దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ చందవరం గ్రామస్తులు తమ కుటుంబాన్ని మాపై నమ్మకంతో ఆదరిస్తున్నారని, గ్రామస్తులకు తాము అన్నివేళల్లో రుణపడి ఉంటామన్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని చేశారని చెప్పారు. మరలా 2024లో వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని శివప్రసాదరెడ్డి తెలిపారు. మండల కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థతో అభివృద్ధి సాధ్యం


నూతన గ్రామసచివాలయాన్ని ప్రారంభిస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

కొమరోలు: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని ఇడమకల్లు గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇడమకల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి గ్రామంలో సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మూడున్నరేళ్లలో చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత నవరత్నాల పథకాలు ప్రవేశపెట్టి మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ పథకాలను మహిళలకే వర్తింపచేస్తూ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తున్నారని తెలిపారు. రైతు ప్రభుత్వంగా వైఎస్ఆర్ సీపీని అభివర్ణించవచ్చని, రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారికి వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ సీపీ కన్వీనర్లు బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ నాగలక్ష్మి, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలి, గ్రామసర్పంచ్‌లు నాగరత్నమ్మ, హటేల్‌పీరా, ప్రదీప్, బంగారు రత్నాలు, నారాయణరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు వాసుదేవరెడ్డి, శివశంకర్, గజ్జలకొండ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కొన్ని అడుగులు చరిత్ర సృష్టిస్తాయి


చింతగుంటలో పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ


ఎమ్మెల్యే కేపీకి స్వాగతం పలుకుతున్న ప్రజలు

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఉదయం చింతగుంట, బురదపాలెంలో, సాయంత్రం సిద్ధవరం సచివాలయం పరిధిలోని బీసీ కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసుల రెడ్డి, సర్పంచ్‌లు ఉండేల ప్రసాద్‌రెడ్డి, ఆర్.మరియమ్మ, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపీటీసీ మీరావలితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారుల అభివృద్ధి, పింఛన్లు కావాలని పలువురు కోరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బురదపాలెం, చింతగుంట, సిద్ధవరం ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు ఎంఆర్ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి, శాతాని రామయ్య, టి.నాగిరెడ్డి, వేమన కృష్ణారెడ్డి, ఉండేల వెంకటరెడ్డి, శ్యాంబాబు, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, బీసీ నాయకులు పాలూరి వెంకటేశ్వర్లు, బారాహిమాం, ఎంపీడీఓ జనార్దన్, ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, ఏపీఎం కె.గోపాలకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి


పొదిలిలో దివ్యాంగుల విభాగం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ, నాయకులు

పొదిలి రూరల్: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్త శద్ధితో కృషి చేస్తోందని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం పొదిలి పట్టణంలోని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే వైఎస్సార్ సీపీ తరఫున దివ్యాంగులు కార్యాలయాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, వర్షం ఫిరోజ్, బత్తిన వెంకట నరసింహారావు, దేవళ్ల ఆంజనేయులు, నుసుం బాల చంద్రుడు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాత


పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాజాత సభ్యులు

కొనకనమిట్ల: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కలిపిస్తూ కళాజాత బృందం సభ్యులు అవగాహన కలిపించారు. శనివారం మండలంలోని గొట్లగట్టు, గనివానిపాడు గ్రామాల్లో కళాజాత బృందం సభ్యులు కాశీవిశ్వనాథ్, లక్ష్మి బుర్రకథ రూపంలో సంక్షేమ పథకాలు, పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిపించారు. గనివానిపాడు సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు, గొట్లగట్టు ఎంపీటీసీ ఉడుముల రామనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలుడి కల్యాణం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేణుగోపాల్


మార్కాపురం టౌన్‌ప్రత్యేక అలంకారంలో ఉభయ దేవేరులతో చెన్నకేశవ స్వామి


సూర్యవాహనంపై గ్రామోత్సవంలో వేణుగోపాలుడు

ఘనంగా అంకాలమ్మ పూజలు

దొనకొండ: అంకాలమ్మ తల్లి గ్రామాన్ని చల్లగా చూడాలని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. మండలంలోని చందవరం గ్రామంలో తిరునాళ్ల సందర్భంగా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన వేదికపై మాట్లాడారు. మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, ఎంపీటీసీ బండారు రాజు, గుమ్మా వెంకటేశ్వర్లు, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, నాగేశ్వరరావు, దేశిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కన్నుల పండువగా చెన్నకేశవునికి శాంతి కల్యాణం

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి శాంతి కల్యాణం అర్చకులు శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈఓ జి. శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి. కేశవరావు, ధర్మకర్తలు, గౌరవాధ్యక్షులు రామడుగు కోటేశ్వరరావు, కోశాధికారి పెరుమాళ్ల కోటేశ్వరరావు, కార్యదర్శి రామడుగు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: స్థానిక మిల్లంపల్లి రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం శనివారం వేకువ జామున అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి కల్యాణం సందర్భంగా శుక్రవారం నుంచి కార్యక్రమాలను ప్రారంభించారు. అంకురార్పణం, ధ్వజారోహణం, బేరీ పూజ, దేవతాహ్వానం, రాయబారం, ఎదురు కోల సంబరాలు ముగిసిన తరువాత వేద, పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి రుక్మిణి, సత్యభామలను వివాహమాడారు. కల్యాణం ముగిసిన వెంటనే స్వామి ఉదయం సూర్య వాహనం, రాత్రి సింహవాహనాలపై గ్రామోత్సవంలో పాల్గొని భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ యక్కలి భాగ్యారావు, మాజీ చైర్మన్ చీదేళ్ల నాగేశ్వరరావు, శ్రీశైలం దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ ఐ.వి.సుబ్బారావు, పెద్దకాపు వెంకటరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు గూడ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి గ్రామోత్సవం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొండపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచలయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి పల్లకి సేవ,, స్వామి వారిని ప్రత్యేక వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఆదివారం నరవ రోడ్డులో రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రంగస్వామి ఆలయాన్ని సందర్శించిన టూరిజం శాఖ డైరెక్టర్

రాచర్ల: మండలంలోని జేపీ చెరువు గ్రామ సమీపంలోని నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయాన్ని ఏపీ టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. తొలుత నెమలిగుండ్ల రంగనాయకస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బీఎస్.నారాయణరెడ్డి, యోగి వేమన రెడ్ల అన్నదాన సత్రం వ్యవస్థాపకులు పగిడి సుధాకర్ రెడ్డి, ఎమ్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన


మట్టి నమూనాలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ, కె.వి.కె అధికారులు

ముండ్లమూరు: మండలంలోని వేంపాడులో ఎస్సీ రైతులకు మట్టి నమూనాల సేకరణపై వ్యవసాయ శాఖ అధికారి మేరమ్మ అవగాహన కల్పించారు. దర్శి కృషి విజ్ఞాన కేంద్రం, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారు శనివారం గ్రామంలో మట్టి నమూనాలు సుకరించారు. ఆమె మాట్లాడుతూ భూమి సారవంతం లేక పోవడం వలన సరైన దిగుబడి రాక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కె.వి.కె శాస్త్రవేత్త కాశీ విశ్వనాథ్, డీబీఆర్సీ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, రియా కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకటరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది శోభారాణి, వీరాంజమ్మ పాల్గొన్నారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 34 మంది ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మార్కాపురం: పట్టణంలోని ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో శనివారం నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో 34 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు కళాశాల కార్యదర్శి, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్నా హనుమారెడ్డి తెలిపారు. టెక్ మహేంద్ర, ఐసోన్ ఎంటర్‌ప్రైజెస్ వారు క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించారని మొత్తం 75 మంది విద్యార్థులు పాల్గొనగా 34 మంది ఎంపికైనట్లు తెలిపారు. దుర్గరావు, శ్రీనివాసులు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉషాఈశ్వరన్, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ గంగారాజు, హెచ్‌ఓడీలు సురేందర్‌రెడ్డి, సాయిబాబా, పుష్పలత, రాజశేఖర్, సత్యవాణి, అబ్దుల్ కలాం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

తాళ్లూరు: వైద్యఆరోగ్య శాఖలో ఉన్న పలు శాఖపరమైన సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు కోరారు. తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీకి విచ్చేసిన ఆశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరి ఎంటీ క్రిష్ణబాబును కలిసిన సంఘ నాయకులు పలు సమస్యలు విన్నవించారు. 2211 హెడ్ వారి వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ బదిలీలు గురించి తెలిపారు. వేతనాలు ఎటువంటి సమస్య లేకుండా అందేలా చూస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు షేక్‌మస్తానమ్మ, శిల్ప, కోటేశ్వరరావు తెలిపారు.

ఏపీ బార్ కౌన్సిల్ అడ్వొకేట్‌గా విజయలక్ష్మి

పొదిలి: స్థానిక బిట్స్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ బెల్లంకొండ విజయలక్ష్మిని ఏపీ బార్ కౌన్సిల్‌లో అడ్వొకేట్‌గా నమోదు చేశారు. విజయలక్ష్మి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా న్యాయ శాస్త్రం బి.ఎల్. కోర్సులో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఈసందర్భంగా జరిగిన బార్ కౌన్సిల్ సమావేశానికి చైర్మన్ గంటా రామారావు అధ్యక్షత వహించారు. తన పేరును బార్ కౌన్సిల్‌లో నమోదు చేసినట్లు విజయలక్ష్మి తెలిపారు. హైకోర్టు పి.పి వై.నాగిరెడ్డి, సీనియర్ న్యాయవాది తోట శ్రీనివాస రాయల్, సభ్యులు కలిగి నీడి చిదంబరం, చలసాని అజయ్‌కుమార్, చలపతిరావు తదితరులు విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు.

జేవీకే స్టాక్ పాయింట్ల పరిశీలన


వి.వి పాలెంలో పనులు పరిశీలిస్తున్న డీఈఓ

తాళ్లూరు: మండలంలో పాఠశాలల్లో జరుగుతున్న నాడు- నేడు పనులను, జగనన్న విద్యాకానుక (జెవికే) స్టాక్ పాయింట్లను జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ శనివారం పరిశీలించారు. నాగంబొట్లపాలెం (ఎ.ఎ), తూర్పుగంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు- నేడు పనులను పరిశీలించి ఎంఈఓ, ఇంజనీరింగ్ సిబ్బందిని అభినందించారు. ఈఈ భాస్కర్ బాబు, డీఈ విశ్వనాథం, ఎంఈఓ జి. సుబ్బయ్య, ఏఈ గోపి, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు, ఏఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

కురిచేడు: ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలైన సంఘటన నాంచారపురం గ్రామ సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. త్రిపురాంతకం మండలం ముడివేముల గ్రామానికి చెందిన పులిగుజ్జు లక్ష్మయ్య ఒంగోలు ఆస్పత్రికి వెళ్లి వైద్యచికిత్స అనంతరం తిరుగు ప్రయాణంలో తన ద్విచక్రవాహనంపై ముడివేములకు బయలు దేరాడు. నాంచారపురం వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడటంతో గాయాలయ్యాయి.

దొనకొండలో దొంగలు హల్‌చల్

దొనకొండ: వారం రోజులుగా దొనకొండలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ఓ వీధిలో ఎగ్గోని కోటయ్య ఇంట్లో దొంగలు పడి సుమారు రూ.2 లక్షలు దోచుకున్నారు. ఎగ్గోని కోటయ్య గత ఆదివారం కుటుంబ సమేతంగా హైదరాబాద్ వెళ్ళారు. శనివారం దొనకొండకు చేరుకున్నారు. తలుపులు తీసి ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగుల గొట్టి నగదు ఎత్తుకెళ్లారు. ఎస్ఐ యం.సైదుబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

కంభం: స్థానిక కంభం ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి విశ్వవిద్యాలయాల్లో ఉన్న విద్య అభ్యసించడానికి తృతీయ సంవత్సర విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డాక్టర్ జి.సోమశేఖర్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించడానికి వసతులు గురించి వివరించారు. తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ ఆర్.శ్రీనివాస్,ఎమ్.గురుశేఖర్ పాల్గొన్నారు.